

కథలు

# ఆత్మీయులు

డా. లక్ష్మి రాఘవ

**Atmeeyulu** - Kathasamputi
by **Lakshmi Raghava**

First Edition: December, 2019

© Author

For Copies & Address :
**Lakshmi Raghava**
3-99 Appagari Street,
Kurabalakota -517 350.
Chittoor Dist. AP
Ph: 94401 24700
email: lkamakoti@gmail.com

**Jyothivalaboju**
Phone: 80963 10140

& All Major Book Shops

Copies: 500

Book Price : Rs. 100/-

*Book Designing & Production:*
**JV Publications: Jyothi Valaboju,**
Cell: 80963 10140,
jyothivalaboju@gmail.com

*Cover Art:* **Ira**

DTP & Type Setting:
**K. Ravi Prabha**,
Cell: 96666 08835

*Printed at:*
**Karshak Art Printers,** Vidyanagar,
Hyd.44, Mob: 040-2761 8261

# ఇదీ వరుస...


| | | |
|---|---|---|
| 1. | ఆత్మీయులు | 11 |
| 2. | ఆచరణ | 18 |
| 3. | ఒక అమ్మకథ | 23 |
| 4. | సహాయం | 29 |
| 5. | చీరలు | 36 |
| 6. | ఆమె ఒక శక్తి | 40 |
| 7. | అభిప్రాయం | 49 |
| 8. | ఆటో | 59 |
| 9. | అమ్మ ప్రేమలో తేడా | 64 |
| 10. | నేను | 70 |
| 11. | ఇదేమి న్యాయం? | 73 |
| 12. | తోటలో ఒక రోజు | 79 |
| 13. | ఆడపిల్ల ఆలోచన | 84 |
| 14. | దానం | 87 |
| 15. | ముక్కుపుడక | 91 |
| 16. | బోధన | 96 |
| 17. | నాన్నమ్మ | 100 |
| 18. | టెంపరరీ | 109 |
| 19. | ఇల్లాలు | 113 |
| 20. | దేవుడిచ్చిన తోడు | 117 |
| 21. | ఆలోచన | 125 |
| 22. | గాంధీగారు గాయపడ్డారు | 132 |
| 23. | ఎడం | 138 |

# ఆత్మీయులు

తిరుమలరావు అఫీసునుండి ఇంటికి రాగానే భార్య కవితతో "షాపింగ్ వెళ్లివచ్చావా? పని పూర్తి అయ్యింది కదా" అన్నాడు.

"వెళ్లి వచ్చాను. అంతా రెడీ... మీరు ఆలస్యం చేశారేమిటి.?"

"నా సూట్‌కేసు సర్దావా?"

"అన్నీ అయ్యాయి. మీరు స్నానం చేసి రండి. డ్రైవర్ వున్నాడు కదా!"

"డ్రైవర్ వున్నాడు మనల్ని ఎయిర్‌పోర్ట్‌లో డ్రాప్ చేసి వెడతాడు" అంటూ బాత్‌రూమ్‌లోకి దూరాడు తిరుమలరావు.

ఏరోప్లేన్‌లో కూర్చున్నాక కొడుకు రాకేశ్ గురించే ఆలోచించింది కవిత. బహుశా తిరుమలరావు కూడా అదే ఆలోచిస్తూ ఉండవచ్చు.

రాజమండ్రిలో దిగినాక టాక్సీ మాట్లాడుకున్నారు. మొదటగా నిడదవోలుకు ప్రయాణం.

నిడదవోలులో గోదావరి కాలువ ఒడ్డున వున్న కాలనీలో వారు చెప్పిన అడ్రసుకు వెళ్ళింది టాక్సీ.

టాక్సీ దిగుతూ ఉండగానే "రండి రండి ..." ఆప్యాయంగా నవ్వుతూ ఎదురు వచ్చాడు రాజారావు.

వెనుకనే నవ్వుతూ ఆహ్వానించిన పార్వతమ్మ. ఇద్దరూ తమ రాకకు ఎంత సంతోషంగా వున్నారో తెలుస్తూంది.

తను తెచ్చిన పళ్ళు పార్వతి చేతిలో పెట్టింది కవిత.

"ఏమిటో ఇవన్నీ... మీ రాకే మాకెంతో సంతోషం" అన్నాడు రాజారావు.

"ఇక్కడికి రావటం మాకెంత ఆనందాన్ని ఇస్తుందో మీకు తెలుసు" అన్నాడు తిరుమలరావు.

"మీరు కాళ్ళు కడుక్కుని రండి... టేబుల్ మీద అన్నీ సర్దేస్తాను. కొంచెం కాఫీ ఇవ్వనా?" చనువుగా అడిగింది పార్వతి.

"కాఫీ వద్దు. భోంచేస్తాము" అని బాత్‌రూమ్‌వైపు నడిచింది కవిత. ఆ ఇల్లు బాగా పరిచయమే.

అందరూ కూర్చుని సరదాగా మాట్లాడుకుంటూ భోజనం ముగించారు.

"కాస్సేపు నడుం వాల్చండి. రెస్టు తీసుకున్నాక అందరం ద్వారకా తిరుమలకు వెళ్లి స్వామిని దర్శనం చేసుకుని వద్దాము" అన్నాడు రాజారావు.

"ఈసారి వీలుపడదులెండి. మరోసారి వచ్చినప్పుడు చూద్దాము. ఒక గంట రెస్టు తీసుకుని బయలుదేరుతాము."

"ఈ రాత్రికి ఇక్కడే వుండిపోకూడదూ" అభ్యర్థించాడు రాజారావు.

"మళ్ళీ ద్రాక్షారామం వెళ్ళాలి కదా! అసలుకు అన్నీ ఈ రోజునే ముగించి వెళ్ళిపోవాలని అనుకున్నాము కానీ వీలుకాదు" అంటూ రూములోకి వెళ్లి నడుము వాల్చాడు తిరుమలరావు.

కవిత, పార్వతి హాలులో కూర్చున్నారు.

"ఎలా వున్నారు? అని అడగటం భావ్యం కాదేమో కవితగారూ... కానీ మేము మిమ్మల్ని తలుచుకోని దినం వుండదు..." కంటినిండా నీళ్ళతో అంది పార్వతి.

"అక్కడ ఉన్నామన్న మాటేగానీ మీరు ఎలా వున్నారో అని చాలా అనుకుంటాము పార్వతిగారూ..."

# ఒక అమ్మ కథ

"అమ్మా.." అన్న మాటకు తల ఎత్తింది సుశీలమ్మగారు.

ఎదురుగా ఒక నడివయసావిడ, పక్కన చంకలో ఒక చిన్న బ్యాగుతో వున్న ఒక ముసలి మనిషి.

"కూర్చోండి" అని ఎదురుగా వున్న కుర్చీలు చూపిస్తూ "చెప్పమ్మా .." అంది సుశీలమ్మ.

"అమ్మా, ఈ ముసలామె పది రోజుల క్రితం పొద్దున్న మా ఇంటి ముందు కూర్చుని వుంది ఈ బ్యాగుతో. బాగా చలిగా వుందని లోపలకు రమ్మని చెప్పి ఫలహారం పెట్టాను. ఎక్కడనుండీ వచ్చావని అడిగితే జవాబు చెప్పదు. పోనీలే అని ఇంట్లోనే వుండమన్నాను. బహుశా ఇంట్లో ఉంచుకోవడానికి ఇష్టం లేక ఎవరైనా వదిలి వెళ్ళారేమో తెలియదు.

వయసు ఎనభై దాటిందేమో ఏ పనీ చెయ్యలేదు. ముసలామె కదా ఫరవాలేదు అని మూడు పొద్దులా అన్నం పెడుతూ వెనక వసారాలోనే వుండమన్నాను. నాలుగు రోజులక్రితం వూరికి వెళ్లిన మా అత్తగారు వచ్చారు. ఎవరో, ఏమిటో

తెలియక ఇలా ఇంట్లో పెట్టుకుంటే ఎలా అని నన్ను కోపపడ్డారు. దానికి మా ఆయన కూడా వత్తాసు పలకడంతో ఏమి చెయ్యాలో తెలియలేదు. 'వెళ్ళిపో' అంటే దీనంగా చూసే ఈవిడను ఏమి చెయ్యాలా అని మథనపడుతుంటే మీ ఆశ్రమం గురించి పేపర్‌లో చూశాను. ఇక వేరే ఆలోచన మాని ఈ రోజు ఇక్కడ వదిలి వెడదామని తీసుకువచ్చాను. మీరు పెట్టుకోగలరా?"

"అమ్మా, మీకు ఈవిడ వివరాలు తెలుసా? ఇలా ఎవరైనా తీసుకువస్తే మేము వివరాలు రాసుకుంటాము. ఒక వేళ జబ్బుపడినా, జరగకూడనిది జరిగినా తెలపడానికి. పూర్తి అనాథ అయితే అన్నీ మేమే చూసుకుంటాము.."

"నాకు వివరాలు తెలియవు. మరీ మరీ అడిగితే తన పేరు జయమ్మ అని చెప్పింది. అంతే... మీకు చెబితే సరే చెప్పకపోతే నా ఫోను నంబరు ఇస్తాను. నాకు తెలపండి. నాకు వీలవుతే వస్తాను. నా అడ్రెస్ ఇవ్వలేను. మా ఇంట్లో వారికి ఇష్టం వుండదు. మా ఇంట్లో వున్న కొద్దిరోజులూ నిస్సహాయస్థితిలో వున్న ఈవిడను చూసుకున్నాను కనుక కాస్త ఆప్యాయత పెరిగింది. అంతే" అంటూ పక్కన వున్న జయమ్మవైపు చూసింది. జయమ్మ కళ్ళు కన్నీళ్ళతో నిండి వున్నాయి.

"రిజిస్టర్‌లో ఆమె పేరు జయమ్మగా రాసుకుంటాను. మీ పేరు, ఫోను నెంబరూ చెప్పండి."

"నా పేరు సరోజ. నా నెంబరు.." అని నెంబరు చెప్పింది.

సుశీలమ్మ నోట్ చేసుకుని జయమ్మను చూస్తూ "నీకు పిల్లలెవరైనా వున్నారా?" అనగానే ఏడ్చింది ఆవిడ కానీ జవాబు చెప్పలేదు. సరోజ ఆవిడ భుజం మీద చెయ్యి వేసి "నీకేం భయం లేదమ్మా, ఇక్కడ బాగా చూసుకుంటారు... నేను ఎప్పుడైనా వస్తూ వుంటాను..." అంది.

సరోజ చెయ్యి ఆప్యాయంగా పట్టుకుని ముఖానికి ఆనించుకుంది ఆవిడ. ఆవిడను దగ్గరకు తీసుకుని మెల్లిగా "బాగుంటుంది అని చెప్పాను కదా.." అని సుశీలమ్మగారికేసి చూస్తూ 'ఇక నా బాధ్యత తీరింది...' అన్నట్టు నిట్టూర్చింది.

'అనాథ అయినా ఆదరించి ఇలా సరైన చోటుకు చేర్చేవారూ లేకపోలేదు' అనుకుంటూ సుశీలమ్మగారు "అనసూయా .." అని కేకేసింది.

అనసూయ అనబడే ఆయా వచ్చి అక్కడ కూర్చున్న జయమ్మను చూసి "ఏ

# చీరలు

**మో**టార్ బైక్ శబ్దం అయితే తలెత్తి చూసింది గాయిత్రి తన ఇంటి వరండాలో నుండే. పొద్దున్న భర్త శ్రీకర్ ఆఫీసుకు వెళ్ళాక కాస్సేపు బయట వరండాలో కూర్చుని పేపర్ చదవటం అలవాటు గాయిత్రికి.

అలా కూర్చున్నప్పుడే పక్కన ఇంటివాళ్ళు పరిచయమయ్యారు. పక్కన వున్న ఇంటిలో రెండు పోర్షన్లు. పైన వున్నది ఓనర్లు. ఆవిడ పేరు కుసుమ. చీరల వ్యాపారం చేస్తుంది ఇంటిలోనే. బాగుంటాయి చీరలు, పైగా ఇన్‌స్టాల్మెంట్ పద్ధతిలో ఇస్తుందని చుట్టుపక్కల చాలామంది కొంటారు. గాయత్రి కూడా రెండు చీరలు కొనుక్కుంది.

మళ్ళీ మోటార్ బైక్ స్లోగా వెళ్ళింది గేటు ముందు.. తన ఇంటివైపు చూస్తూ.. బైక్ వెనక సూట్‌కేసు వుంది. ఏదైనా అడ్రస్ కోసం వెతుకుతున్నాడా? అని అనుమానం వచ్చింది గాయిత్రికి. బైక్ ముందుకు వెళ్ళిపోవడంతో మళ్ళీ పేపర్ చదవటంలో మునిగిపోయింది.

ఉన్నది హైదరాబాదు అయినా దిల్‌సుఖ్‌నగర్‌కు ఆవల కొత్తగా వస్తున్న

కాలనీ అది. అక్కడైతే ఇల్లు అద్దెకు చీప్‌గా దొరుకుతాయని అక్కడ తీసుకున్నాడు శ్రీకర్.

హైదరాబాదులో ఉద్యోగం అంటే ఎంత గొప్పో! కానీ వూరికి దూరంగా వుండటం నచ్చలేదు గాయిత్రికి. తప్పదు కదా!

మోటార్ బైక్ మరోసారి ఇంటి ముందు నుండి వెళ్ళింది. ఈసారి మరీ స్లోగా.

కుతూహలంగా చూసింది గాయిత్రి.

గాయిత్రి చూడటం చూసి బైక్ ఆపాడు అతను గేట్ దగ్గర.

అతన్ని చూసి గేట్ వరకూ వెళ్ళింది గాయత్రి.

"మేడమ్! ఒక అడ్రస్ కోసం వెదుకుతున్నాను. మీకేమైనా తెలుసా?" అన్నాడు చెమట తుడుచుకుంటూ.

"అడ్రస్ ఇవ్వండి" అంది గాయిత్రి.

"అడ్రస్ లేదు మేడమ్! నేను కొత్తగా పనిలో చేరాను. ఈ ఏరియాకు వెళ్లి అడిగితే చెబుతారు అన్నాడు మా శేటు. ఆమెకు ఈ సూట్‌కేసు ఇచ్చి డబ్బు తీసుకురమ్మని అన్నారు. ఈ వీధిలో కుసుమ అనే ఆమె చీరల వ్యాపారం చేస్తారుట."

"అయ్యో, కుసుమగారా! మా పక్కన వున్న మేడ ఇల్లే. కానీ ఆవిడ వూరికి వెళ్ళారు."

"పోనీ వారి కింద ఇంటివారు వుంటారు కదా! థాంక్స్ మేడమ్!"

"సారీ అండీ, కింద ఇంటివాళ్ళు కూడా టూర్ వెళ్ళారు…"

"అయ్యో ఇప్పుడెలా? ఇది ఇచ్చి అమౌంట్ తీసుకువస్తే నాకు కూలీ ఇస్తానన్నాడు. మా అమ్మకు బాగాలేదు మేడమ్! ఊరికి వెళ్ళాలి…" నిస్సహాయంగా చూసాడు అతను.

గాయిత్రికి జాలి వేసింది. ఎండ తీవ్రంగా వుంది. పోనీ మంచినీళ్ళు ఇస్తే అనిపించి అడిగింది "మంచినీళ్ళు తాగుతావా బాబూ!" అని.

# అభిప్రాయం

**త**ను వ్రాసిన కథలు, వివిధ పత్రికలలో ప్రచురింపబడిన వాటిని కలిపి ఒక కథాసంపుటిగా ప్రచురించుకుంది గాయిత్రి. అన్ని కథలూ పత్రికా సంపాదకులు మెచ్చి పాఠకుల ముందుకు వచ్చినవే కావున ఈ పుస్తకం తప్పక అందరి ఆదరణ పొందగలదని ఆశ.

ఈ కథాసంపుటి ఆవిష్కరణ మొదలుకొని, వివిధ పత్రికలు 'కొత్తపుస్తకాలు' శీర్షికలో ప్రచురింపబడినప్పటినుండీ వచ్చిన ఫోన్ కాల్స్‌తో ఉక్కిరిబిక్కిరి అయ్యింది గాయిత్రి. టైటిల్ ఎంత బాగుందో అన్నవాళ్లు, ముఖచిత్రం అంత బాగా వేశారు... మీ ఐడియానేనా?' అని అడుగుతూ వుంటే గర్వంగా ఫీల్ అయ్యింది.

"పుస్తకం టైటిల్ చూడగానే చదివెయ్యాలని అనిపిస్తోంది మేడమ్, దయచేసి నా అడ్రెస్‌కు ఒకటి పంపండి" అన్న ఒక అభ్యర్థన మరీ సంతోషాన్నిచ్చింది. వెంటనే అడ్రస్ అడిగి పుస్తకాన్ని పంపింది.

ఒక న్యూస్‌పేపర్‌వాళ్ళు తన పుస్తకంలో కథలు... ఆధునికభావాలకు, సమస్యలకూ అద్దం పట్టేలా ఉన్నాయనీ, ప్రతి కథలోనూ సమస్యను చూపి తనదైన పరిష్కారాన్ని చూపుతూ ముగించడం రచయిత్రి స్పెషల్ శైలి అనీ ప్రశంసిస్తూ

సమీక్ష వేయటం, ప్రతుల కొరకు సంప్రదించండి అని రచయిత్రి అడ్రస్ ఇవ్వడం జరిగింది. దానితో ఆ రోజంతా ఫోన్ల మీద ఫోన్లతో గాయిత్రి బిజీ అయిపోయింది. తను కూడా ఒక ప్రముఖ రచయిత్రి అయిపోయానని గర్వంగా అనిపించింది.

ఈ పుస్తక సమీక్ష చదివిన కొన్ని రచయితల సంఘాలు గాయిత్రిని ప్రత్యేకంగా ఆహ్వానించాయి. 'మా రచయితల సంఘం సభ్యులు కండి' అని అభ్యర్థించాయి. అందులో కొన్నింటిలో సభ్యత్వం కూడా తీసుకుంది. రచయితగా తనను అందరూ ప్రత్యేకంగా చూడటం బాగా సంతోషాన్నిచ్చింది.

ఒక రోజున ఒక రచయితల సంఘం నుండి ఒక ప్రత్యేక సమావేశానికి ఆహ్వానం అందింది. ఆ సంఘంలో సభ్యురాలుగా వుండినటువంటి సీనియర్ రచయిత్రి సరస్వతమ్మగారు చాలారోజుల క్రితం కొడుకు దగ్గరికి మరో స్టేట్‌కు వెళ్ళిపోయి ఇన్నాళ్ళకి తిరిగి వచ్చిన సందర్భంగా ఆవిడను సత్కరించాలని ఆ సమావేశం ఏర్పాటుచేయటం జరిగింది. అందులో ఇప్పటి రచయిత్రుల తరపున ఆవిడను ఆహ్వానించే పని గాయిత్రికి ఒప్పజెప్పారు.

గాయిత్రికి సంతోషం వేసింది. ఈవిడ కూడా తన కథలను చదివి సమావేశంలో చెబితే తన స్థాయి మరింత పెరుగుతుందని అనిపించింది. అందుకని ఆవిడను ముందురోజు కలిసి తన పుస్తకాన్ని ఇచ్చి "రేపు సమావేశంలో మీ అభిప్రాయాన్ని చెప్పండి మేడమ్!" అని రిక్వెస్ట్ చేసింది.

ఇంతకు మునుపు ఇదే రచయితల సంఘంలో తన పుస్తకాన్ని విశ్లేషించి... ఆధునిక పాఠకులు మెచ్చే అంశాలతో వున్నాయని తన కథలని ఉటంకించిన సమావేశం తరువాత ఒక సీనియర్ రచయిత్రి తన అభిప్రాయాన్ని వెలిబుచ్చితే ఇంకా ఎంతో బాగుంటుందని అభిప్రాయపడింది. అందుకే ఆవిడ మాటల ద్వారా వినాలన్న కుతూహలంతో మీటింగుకి బయలుదేరింది.

సీనియర్ రచయిత్రి వస్తుందని అందరూ హడావుడిగా ఏర్పాట్లు చేస్తున్నారు.

చాలా రోజుల తరువాత అక్కడికి వస్తున్న కారణంగా ఆవిడకు చిన్న సన్మానం చేయదలిచారు. అందుకుగాను శాలువా, పూలదండ వగైరాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఎప్పుడూ రెగ్యులర్‌గా రాని సభ్యులు కూడా ఆ రోజు హాజరు కావడంతో హాలు నిండివుంది. గాయిత్రికి సంతోషం వేసింది. ఇలాటి రోజు తను ఆ సంఘసభ్యురాలిగా వుండటం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

# నేను...

నన్ను అందంగా తయారుచేస్తున్నారు అన్న ఆనందం!!

ముఖం ఎంత అందంగా ఉండాలో అని మాట్లాడుతూంటే సిగ్గుపడి పోయాను.

అసలే నా నిండా అందమైన ఆలోచనలు, వాటికి తోడు అలంకరణతో అద్భుతంగా అవుతుందంటే ఎవరికి ఆనందం కలగదు? పైగా "ఎంత ఖర్చయినా ఫరవాలేదు ఎంత బాగుండాలంటే చూడగానే కావాలని అనిపించాలి" అన్నారు నా వాళ్ళు.

ఇక నా ఆనందానికి హద్దులు లేవు! 'చూడ్డానికి బాగుండటానికి, క్షణంలో నచ్చడానికి ఎంత ఖర్చు అయినా ఫరవాలేదు' అన్న మాటలు చాలవా నాకు? ఇక అలా తయారవడం కోసమై హైదరాబాదుదాకా ప్రయాణం అలసట అనిపించలేదు.

హైదరాబాదులో వివిధ ప్రదేశాలకు తీసుకెళ్ళారు. ప్రతి చోటా నా అందానికి మెరుగులు దిద్దడమే.

అందుకని నన్ను ఎన్నిసార్లు ముట్టుకుంటున్నా నాకేమీ అనిపించలేదు. నాకు కూడా చాలా కోరికలున్నాయన్న మాట!!

ఇదంతా జరగడానికి రెండు నెలలు టైం పట్టింది. నాకేమో ఎప్పుడెప్పుడు పూర్తి ముస్తాబై ఇల్లు చేరతానా అన్న ఆత్రుత వుంది.

ఒక రోజున నేను సంపూర్ణంగా ముస్తాబైనట్టు అనిపించింది. నన్ను హైదరాబాదు వాళ్ళు మెచ్చుకున్నారు.

ఇక మా ఇంటికి ప్రయాణమే మిగిలింది. ప్రయాణానికి సిద్ధం చేశారు.

నాకు ఎక్కడా అసౌకర్యం కాకుండా భద్రంగా మా ఇంటికి చేర్చారు. నన్ను చూడటానికి మా ఇంటివాళ్ళు పోటీ పడ్డారు.

అందరి చేతిలోనూ నేనే! "అరె ఎంత బాగుందో!" అనడాలే! మురిసి పోయాను. మొదటిగా దేవుడి గదికి తీసుకెళ్ళారు.

తరువాత నన్ను ఎక్కడ, ఎక్కడ పంపాలో నిర్ణయించారు. "ఇంత బాగా ఉన్నదాన్ని అందరూ ఆదరిస్తారు" అన్న మాటలు వినడానికి హాయిగా వున్నాయి.

ఒక వారం లోపల నన్ను అందరికీ పరిచయం చెయ్యాలని ఒక సభ చేసారు. ఆ సభలో అందరి దగ్గరా నేనే! అందరు మాట్లాడిందీ నాలోని ఆలోచనలూ, అందమైన ముఖాన్ని గురించే! ఓహ్! ఎంతో గర్వంగా వుంది...

న్యూస్‌పేపర్స్‌లో నా ఫోటోలు వేసారు. నాగురించి ఎంతో గొప్పగా చెప్పారు.

ఇక నేను మేఘాలలో తెలియాడుతున్న సమయంలో నన్ను ఇంకా ఎంతమందికో పరిచయం కావడానికి ప్రిపేర్ చేసారు.

వివిధ ప్రాంతాలకు చేరాను. అందరూ బాగా ఆదరించారు!!

అలా కొన్నేళ్ళు రాజరికం అనుభవించాను.

తరువాత నన్ను అందరూ పట్టించుకోవడం మానేశారు.

ఎక్కడైనా ఎక్కడో ఒక మూల ఉంటున్నాను.

చివరకు ఇంట్లో వద్దని కొంతమంది బయటవారికి అమ్మేసారు! వారూ సరిగా చూసుకోలేదు...

# తోటలో ఒక రోజు

సాయంకాలం నీరెండగా వుంది...

నిండుగర్భిణిలా వున్న పారిజాతం చెట్టు పిల్ల తెమ్మెరకు మెల్లిగా వూగుతూ వుంది!

తోటలోకి అమ్మ వస్తూండటం చూసి పారిజాతం చెట్టుకి హాయిగా అనిపించింది. ఆ సమయంలో అమ్మ తోటలోకి వస్తే పారిజాతం చెట్టు కింద వున్న అరుగుమీద కూర్చుంటుంది.

కూర్చున్న అమ్మ మొగ్గలతో బరువుగా వాలి వున్న పారిజాతం కొమ్మలను సుతారంగా స్పృశించింది మొగ్గలకు ఒత్తిడి కలగకుండా...

రోజూ ఈ సమయం కోసం ఎదురుచూస్తుంది పారిజాతం చెట్టు. అమ్మ కూర్చునే ఆ పదిహేను నిముషాలూ ఎంతో ఇష్టం దానికి. తను రాత్రంతా పడే వేదన అమ్మకు తెలియచేయాలని ఎంత ఆరాటమో... చెట్ల భాషను మనిషి అర్థం చేసుకోగలిగితే ఎంత బాగుండు!!

అమ్మ లేచి పారిజాతపు మొగ్గలను మరోసారి స్పృశిస్తూ కదిలింది. తోటంతా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Atmiyulu**

* * *